జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## ఖమ్మం

మంగళవారం | 18 | ఫిబ్రవరి | 2025 | పేజీలు : 5

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



# లంబాడీ అంటేనే కాంగ్రెస్.. కాంగ్రెస్ అంటేనే లంబాడీ

-మంత్రి పొంగులేటి. శ్రీనివాస్ రెడ్డి
-నా గెలుపులో కీలక పాత్ర బంజారులదే
-లంబాడీలను, నాయకులను కాంగ్రెస్ హక్కున చేర్చుకుంటుంది
-సేవాలాల్ అందరికి అదర్శనీయుడు.
-సేవలాల్ జయంతిని ప్రభుత్వం చేయడం ఆ జాతికి గర్వకారణం.
-కూసుమంచిలో ఘనంగా సేవలాల్ జయంతి వేడుకలు
-ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.





**కూసుమంచి ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి**

లంబాడీ అంటేనే కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ అంటేనే లంబాడీ అని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం కూసుమంచి మండల కేంద్రంలోని బంజారా భవన్ స్థలంలో నిర్వహించిన సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాల్లో పాల్గొని ప్రసంగించారు. సంత్ సేవాలాల్ జయంతిని ఫిబ్రవరి 15న రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా సెలవు దినంగా ప్రకటించింది అన్నారు. బంజారాలను ఎస్టీలో చేర్చిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వంలో కాంగ్రెస్ దేనని, లంబాడీలు గత అసెంబ్లీ ఎన్నికల్లో తనకు భారీ మెజారిటీ రావడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. సేవాలాల్ ను బంజారాల ఆరాధ్య దైవంగా పిలుస్తారు. అతన్ని హిందూధర్మం గొప్పతనం బంజారాలకు తెలియజేయడానికి జన్మించిన మహానుభావునిగా భావిస్తారని, హింస పాపమని, మత్తు, ధూమపానం శాపం అని హితవు పలికి బంజారా జాతికే కాదు యావత్తు ఇతర కులాలకు

మిగతా 2 లో..

## కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటిన
# ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

తెలంగాణ ప్రాంతానికి అన్ని రంగాలలో జరుగుతున్న అన్యాయాలను చూసి తట్టుకోలేక కేసీఆర్ మహోద్యమాన్ని నిర్మించి 70ఏళ్ల ప్రజల కలను నిజం చేశారని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కొనియాడారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా ఎంపీ రవిచంద్ర బంజారాహిల్స్ లోటస్ పాండ్ పార్కులో సోమవారం ఉదయం 3 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, కేసీఆర్ 10ఏళ్ల పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో గొప్పగా అభివృద్ధి చెంది బంగారుమయంగా రూపుదాల్చిందని వివరించారు. సుమారు 500పైగా సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేసిన మహానేత కేసీఆర్ అని ఎంపీ వద్దిరాజు ప్రస్తుతించారు. గోదావరి – కృష్ణా జలాలను

మిగతా 2 లో..



## బ్యాంకుల ద్వారా ప్రజలు ఆర్థికంగా
# బలోపేతం కావాలి

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
-మహిళలు బ్యాంకింగ్ లావాదేవీలు, వడ్డీ రేటు ఈఎంఐ లపై అవగాహన పెంచుకోవాలి
-యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముస్తఫా నగర్ బ్రాంచ్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

బ్యాంకుల ద్వారా ప్రజలు ఆర్థికంగా బలోపేతం కావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ముస్తఫానగర్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ బ్యాంకు నూతన బ్రాంచ్ మన ప్రాంతంలో ఏర్పాటు చేయడం సంతోషకరమైన అంశమని అన్నారు. సమాజంలో ధరలు పెరుగుతున్నాయని,

మిగతా 2 లో..



# లంబాడీ అంటేనే కాంగ్రెస్.. కాంగ్రెస్ అంటేనే లంబాడీ

(మొదటిపేజీ తరువాయి)

ఆదర్శంగా ఎన్నో సేవాకార్యక్రమాలు చేయడంలో దేవుడయ్యాడని తెలిపారు. సేవాలాల్ ఆనాడు బంజారా జాతి పరువు ప్రతిష్టల గురించి ముందుగానే ఊహించి అహింస సిద్ధాంతానికి పునాది వేసి ఆచరించి చూపారని, బ్రిటిష్ పాలకుల మత ప్రచారం ద్వారా బంజారా సమాజం అనేక ఇబ్బందులకు గురి అయ్యింది. ఈ పరిస్థితులలో బంజారా జాతిని సన్మార్గంలో నడిపించేందుకు సేవాలాల్ మహారాజ్ అవతరించి ఆదివాసీ హక్కుల పరిరక్షణ, సమాజ మార్గదర్శకత్వంలో కీలక పాత్ర పోషించారని, ఆయన చూపిన మార్గం ఆదివాసీ ఉద్యమాలకు, సామాజిక సమానత్వ పోరాటాలకు ప్రేరణగా నిలుస్తోందని, గోండు తెగకు చెందిన మహానుభావుడిగా, సమాజ సేవకుడిగా, ఆదివాసీ హక్కుల పరిరక్షకుడిగా గుర్తింపు పొందారు. గోండు తెగ ప్రజలను ఆర్థికంగా, సాంస్కృతికంగా, రాజకీయంగా అభివృద్ధి చేసేందుకు ఉద్యమించారు.అప్పటి ఆధిపత్య వ్యవస్థల పై పోరాడి, ఆదివాసీలను వారి హక్కుల గురించి చైతన్యం కలిగించారు. ఆయన ఆదివాసీ తెగల సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ నూతన మార్గదర్శనం ఇచ్చారు. మహారాజ్ ను ఆధ్యాత్మిక గురువుగా, ధర్మ పరిరక్షకుడిగా భావిస్తారని, తెలంగాణ ప్రభుత్వం సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహిస్తూ... ఆదివాసీ ప్రజలకు గౌరవం ఇస్తోందన్నారు. ఆదివాసీ గౌరవాన్ని పెంచేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతుందని పేర్కొన్నారు. వచ్చే ఏడాది నాటికి ఇదే వేదికగా నూతన భవనం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

**ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు**

కూసుమంచి మండల కేంద్రంలోని సేవాలాల్ భవన నిర్మాణ ప్రాంగణంలో పాలేరు నియోజకవర్గ స్థాయి సేవాలాల్ జయంతి వేడుకల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. లంబాడీలందరు తమ కుల ఆచారం వస్త్రాలను ధరించి. వేడుకలో పాల్గొన్నారు. బంజారా సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా సేవాలాల్ జయంతి వేడుకలను నిర్వహించారు. మహిళలు



కోలాటమాడంగా పురుషులు బంజారా డ్యాన్సులతో అలరించారు. అనంతరం కూసుమంచి మండల కేంద్రం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.

**మంత్రి పొంగులేటికి ఘనస్వాగతం**

కూసుమంచి మండల కేంద్రంలో జరిగే సేవాలాల్ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి పాలేరు నియోజకవర్గ బంజారా నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఆయనకు లంబాడి వస్త్రాలను ధరించారు. అనంతరం ర్యాలీగా సేవాలాల్ భవన్ వద్దకు వెళ్ళి అక్కడ ఏర్పాటు చేసిన భోగాబండారం వేడుకలో పాల్గొన్నారు. సేవాలాల్ కు భోగాబండారం వేసి నమస్కరించారు. అనంతరం సభా వేదికపై బంజారా నాయకులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు,మాజీ ఎంపీపీలు బానోతు శ్రీనివాస్, బోడా మంగిలాల్, బంజారా సంఘం నాయకులు ధరావత్ రామ్మూర్తి, భూక్య సురేష్ నాయక్, అజ్మీర. అశోక్ నాయక్ ,ధరావత్ బాబు నాయక్, చందు నాయక్ ,శివాజీ, ఇస్లావత రవి , సురేష్ నాయక్ , జర్పుల. బద్రీనాథ్ ధరావత్ నరేష్, బానోతు వినోద, భానుత. రామ్ కుమార్ రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# 18న ఖమ్మంలో జరిగే మిర్చి యార్డ్ ధర్నాని జయప్రదం చేయండి

**సిపిఐ మండల కార్యదర్శి భూక్యా నరసింహ**



**కూసుమంచి 17 ప్రజా జ్యోతి**

మిర్చి పంట ధర కింటాకు 25 వేల రూపాయలు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో ఈనెల 18న ఉదయం 7 గంటలకు ఖమ్మం మిర్చి మార్కెట్ ముట్టడి కార్యక్రమం నీ ఉద్దేశించి సిపిఐ మండల కార్యదర్శి భూక్య నరసింహ మాట్లాడుతూ మిర్చి రైతులను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలని రైతులందరూ ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలినీ కోరారు ఈ కార్యక్రమంలో భూక్య ప్రసాద్ భూక్యవీరన్న, భూక్యా మల్సూరు, భూక్య చిరంజీవి, భూక్యారాములు, భూక్య రమేష్, భూక్య పిర్యా, భూక్యా సురేష్, భూక్యా నాగేష్, భూక్యా నాగు భూక్యా అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకుల ద్వారా ప్రజలు ఆర్థికంగా బలోపేతం కావాలి

(మొదటిపేజీ తరువాయి)

పెరు గుతున్న ధరల ప్రకారం బ్యాంకులలో డబ్బులు జమ చేసినప్పుడు విలువ తగ్గకుండా వడ్డీ అందుతుందని అన్నారు. నూతన వ్యాపారాలు ప్రారంభించడం, పై చదువులు చదవడం, ఇంటి నిర్మాణాలకు బ్యాంకులు రుణాలు అందించడం ద్వారా మన అభివృద్ధికి దోహదపడతాయని కలెక్టర్ తెలిపారు. ఆరు నెలల పాటు తాను కూడా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకులో పనిచేయడం జరిగిందని కలెక్టర్ గుర్తు చేశారు. సామాన్య ప్రజల కోసం ప్రభుత్వ రంగ బ్యాంకులు పని చేస్తాయని అన్నారు. వీధి వ్యాపారులు, స్వశక్తి మహిళా సంఘాల సభ్యులు, చిన్న, సన్న కారు రైతులకు రుణాలు అందించడం ద్వారా జీవితాలలో మార్పు తీసుకుని వస్తాయని అన్నారు. బ్యాంకు మేనేజర్ గదిలోకి ప్రతి కస్టమర్ కు అనుమతి ఉండాలని, పేదలను కష్టాల నుంచి బయటకు తీసుకువచ్చేందుకు బ్యాంకులు ఉపయోగపడాలని, మహిళలకు డబ్బు అంటే భయం పోవాలని, బ్యాంకింగ్ లావాదేవీలు, వడ్డీ రేటు, ఈఎంఐ లపై అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. దేశంలో అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికి చేరాలంటే బ్యాంకింగ్ వ్యవస్థను పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. మహిళలు సొంత బ్యాంకింగ్ ఖాతాలు ప్రారంభించి, మనం చేసే వ్యాపారాలకు సంబంధించిన సంపూర్ణ లావాదేవీలను బ్యాంకుల ద్వారా నిర్వహించాలని అన్నారు. బ్యాంకు నూతన బ్రాంచ్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందాలని కలెక్టర్ ఆకాంక్షించారు. పరిసరాల్లో ఉన్న ప్రజలకు బ్యాంకింగ్ సేవలు, సేవింగ్స్, డైరెక్ట్ బెనిఫిషరీ ట్రాన్స్ఫర్ వంటి అనేక సేవలు అందించడం వల్ల జీవన ప్రమాణాలు మెరుగవు తాయని అన్నారు. బ్యాంకులు అందించే రుణాలను మంచి పనులకు వినియోగించి సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ప్రజలకు పిలుపునిచ్చారు. బ్యాంకింగ్ సేవలు అందడం ద్వారా సమాజంలో స్పష్టమైన మార్పులు కనిపిస్తాయని అన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ 25 మంది లబ్ధిదారులకు పీఎం విశ్వకర్మ కింద 22 లక్షల 50 వేలు, ప్రధానమంత్రి ఉపాధి కల్పన క్రింద 11 మంది లబ్ధిదారులకు కోటి 75 లక్షలు, 124 స్వ శక్తి సంఘాల మహిళలకు 21 కోట్ల 56 లక్షల 50 వేల బ్యాంకు లింకేజ్ రుణాల చెక్కులను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో డీజీఎం ఏ. హనుమంత రెడ్డి, ఏజీఎం లు టి. సర్వేష్, ఎన్. సుధాకర్ రావు, చీఫ్ మేనేజర్ ఆర్. రాజా ప్రసాద్, బ్రాంచ్ మేనేజర్ షేక్ సల్మా పర్వీన్, తదితరులు పాల్గొన్నారు.

# కేసిఆర్ పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

(మొదటిపేజీ తరువాయి)

అనుసంధానం చేసి బీడు భూములను ఆకుపచ్చగా తీర్చిదిద్దారని,సస్య శ్యామలం గావించారని,30లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 3కోట్ల మెట్రిక్ టన్నుల దిగుబడికి చేరవేశారన్నారు. హరితహారం,మాజీ ఎంపీ సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ద్వారా 300కోట్లకు పైగా మొక్కల్ని నాటి పచ్చదనాన్ని,అడవులను బాగా పెంచడం జరిగిందని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.ఈవిధంగా కేసీఆర్ గారు ప్రతి ఏటా తన పుట్టినరోజులు ఘనంగా జరుపుకుంటూ నిండా నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని, తిరిగి రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని ఎంపీ వద్దిరాజు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా "జిందాబాద్ జిందాబాద్ కేసీఆర్ గారు జిందాబాద్","హ్యాపీ బర్త్ డే కేసీఆర్ గారు హ్యాపీ బర్త్ డే హ్యాపీ బర్త్ డే","లాంగ్ లివ్ లాంగ్ లివ్ కేసీఆర్ గారు లాంగ్ లివ్ ","జై కేసీఆర్ జైజై కేసీఆర్"అంటూ పెద్ద పెట్టున నినాదాలిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుండ్లపల్లి శేషగిరిరావు, జెన్నాయికోడే జగన్మోహన్,యాదయ్య యాదవ్, జెన్నాయికోడే చంద్రశేఖర్,బొమ్మరాతి వేణుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కులగణన రీ సర్వే నిర్వహించాలి.

**మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి.**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ప్రభుత్వం నిర్వహించిన కులగనన సర్వే ను రీ సర్వే చేయాలని అసంఘం రాష్ట్ర పిలుపు మేరకు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ,జిల్లా అధ్యక్షులు పార నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాకలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా ఆకుల గాంధీ మాట్లాడుతూ... ప్రభుత్వం మున్నూరుకాపు జనాభా ను తక్కువ శాతంగా చూపించడం పట్ల మున్నూరుకాపు జనాభా ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనని అసహనం వ్యక్తం చేశారు.42 శాతంగా ఉమ్మున్నారుకాపు జనాభాను మూడున్నర శాతంగా చూపించడం తో మాకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. కుల జనాభా ను తక్కువగా చూపించడంతో మాకు రాజకీయంగా,విద్య, రిజర్వేషన్ పరంగా వచ్చే సంక్షేమ ఫలాలు మాకు దూరం కానున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు.తక్షణమేజికులగణన సర్వేను రీ సర్వే చేయించి మున్నూరుకాపు జనాభాకు న్యాయం చేయాలని కలెక్టర్ కు విజ్ఞప్తిచేశారు. విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మా ఆత్మగౌరవాన్ని కాపాడాలని కలెక్టర్ ను కోరారు.వినతిపత్రం అందజేసిన వారిలో సంఘం ట్రస్ట్ బోర్డ్ అధ్యక్షులు మేకల బిక్షమ్మయ్య,సీనియర్ నాయకులు గూడవనేని నరసింహ రావు తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలంగాణ ఉద్యమకారులతో కలిసి ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, కొండబాల కోటేశ్వరరావులతో కలిసి పార్టీ కార్యాలయం ఆవరణంలో హరితహారం మొక్కలను నాటారు. అనంతరం పార్టీ కుటుంబ సభ్యులతో కేక్ కటింగ్ నిర్వహించి, లాంగ్ లీవ్ కెసిఆర్ అంటూ నినాదాలు చేస్తూ... కెసిఆర్‌కు పెద్ద ఎత్తున శు భాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఖమర్, రూరల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, తాళ్లూరి జీవన్ కుమార్, ఉప్పల వెంకట రమణ, జిల్లా మైనారిటీ– అధ్యక్షుడు తాజుద్దీన్, కార్పొరేటర్లు తోట వీరభద్రం, శీలంశెట్టి వీరభద్రం, మండల పార్టీ అధ్యక్షులు భాషబోయిన వీరన్న, వాచేపల్లి లక్ష్మారెడ్డి, మరియు నాయకులు సామినేని హరిప్రసాద్, ముత్యాల వెంకటప్పారావు, పుబ్బలపల్లి నిరోష, సద్దాం షేక్, కృష్ణ ప్రసాద్, మహర్షి, బంక మల్లయ్య, తెలంగాణ ఉద్యమకారులు బొమ్మెర రామ్మూర్తి, పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, కోడిరెక్క ఉమాశంకర్, నెమలికొండ వంశీ, బురాన్, ఆసిఫ్ అహ్మద్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# మహిళా మార్ట్ ప్రత్యేకత చాటే విధంగా ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**సుస్థిర జీవనోపాధి లక్ష్యంగా మహిళా మార్ట్ ఏర్పాటు ఉండాలి**
**సీక్వెల్ రోడ్డులోని మహిళా మార్ట్ ఏర్పాటు చేయు భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్**






**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

మహిళా మార్ట్ ప్రత్యేకత చాటి చెప్పే విధంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్, సీక్వెల్ రోడ్డులో మహిళా మార్ట్ ఏర్పాటు చేయు భవనాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి పరిశీలించి చేయవలసిన ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మహిళా మార్ట్ ముందు పార్కింగ్ ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలనీ, స్లైడింగ్ గేట్ ఏర్పాటుచేయాలని, మహిళా మార్ట్ కు ఆకర్షణీయంగా పెయింటింగ్ వేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మొదటిసారిగా మహిళల చేత రిటైల్స్ స్పేస్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మహిళా మార్ట్ విజయవంతంగా లాంచ్ అయిన తర్వాత ఖమ్మం నగరంలో మరి కొన్ని ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. మహిళా మార్ట్ లో స్వశక్తి మహిళా సంఘాలచే తయారుచేసిన పదార్థాలు, వస్తువులు విక్రయించడం జరుగుతుందని, ఉత్పత్తుల వివరాలు, తయారీ విధానం, అమ్మే మహిళ స్టోరీనీ డాక్యుమెంట్ చేస్తూ ప్రదర్శించాలని అన్నారు.
ఖమ్మం జిల్లా బ్రాండింగ్ వచ్చేలా చూడాలని, ప్రైవేట్ షాపింగ్ మాల్స్ లో అనుసరిస్తున్న మోడల్ లను పరిశీలించి మహిళ మార్ట్ ప్రత్యేకతగా ఉండేలా తయారు చేయాలని, ఖమ్మం జిల్లాలోని స్వశక్తి మహిళా సంఘాల ద్వారా తయారు చేయబడే వస్తువులకు మంచి మార్కెటింగ్ మన మహిళా మార్ట్ ద్వారా అందించి అధిక ఆదాయం సంపాదించేలా చూడాలని అన్నారు. మార్చి మొదటి వారంలోగా మహిళా మార్ట్ గ్రౌండ్ అయ్యే విధంగా మన కార్యాచరణ ఉండాలని కలెక్టర్ తెలిపారు. మహిళా సంఘాల ద్వారా లాభదాయకంగా నడిచే యూనిట్లపై ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళా మార్ట్ లో మహిళా సంఘాల ద్వారా తయారు చేసే పదార్థాలకు బ్రాండింగ్ కలిగించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి వస్తువుపై మేడ్ ఇన్ ఖమ్మం స్టిక్కరింగ్ ఉండాలని, పదార్థాల బ్రాండింగ్ పెంచేందుకు ప్రయత్నించాలని అన్నారు. మహిళా మార్ట్ కు అవసరమైన నిధులను డి.ఆర్.డి.ఓ. ద్వారా రెండు రోజులలో అందించడం జరుగుతుందని, పనులు నాణ్యతగా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. కాంపౌండ్ వాల్, బ్రిక్ వర్క్, వైట్ సర్ఫేస్ వచ్చే సోమవారం నాటికల్లా పూర్తి చేసి పెయింటింగ్ చేసే విధంగా సిద్ధం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మల్లిబాబు యాదవ్, చిత్తారు సింహాద్రి యాదవ్.

**కారేపల్లి, ఫిబ్రవరి17,ప్రజా జ్యోతి:**

సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామానికి చెందిన రెడ్డి బోయిన తిరుపతిరావు - మల్లిక ల కూతురు శ్రీహారిక - సతీష్ యాదవ్ ల వివాహవేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో యాదవ సంఘాల గ్రూపుల రకాలు గురించి చర్చించగా అఖిల భారత యాదవ మహాసభ 1924లో యాదవ మేధావులతో, స్వాతంత్రం రాకముందే ఏ సంఘాలు పుట్టకముందే కేవలం అఖిల భారత యాదవ మహాసభ ఒక్కటే స్థాపించబడిందని, కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఎక్కడ చూసినా విస్తరించిందని, అఖిల భారత యాదవ మహాసభ జండా క్రింద ఈనాడు ఉత్తర భారత దేశంలో ప్రభంజనం సృష్టిస్తున్నాయని, మంత్రులు, ముఖ్యమంత్రులు కేంద్ర మంత్రులుగా పని చేశారని, అయితే ఈనాడు కొంతమంది స్వార్థం కోసం కొత్త సంఘాలు పెట్టుకుంటున్నారని, ఒకప్పుడు వాళ్లు కూడా అఖిల భారత యాదవ మహాసభ జెండా కిందనే తిరిగారని, ఏదో ఒక రోజు మళ్ళీ ఆ జెండా కిందికే రావాల్సిన



అవసరం ఉంటుందని నాయకులు వ్యాఖ్యానించారు. అఖిల భారత యాదవ మహాసభను అవహేళన చేయాలని ప్రయత్నిస్తే దానికి తగిన మూల్యం కూడా చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడి తిరుపతిరావు, బండారు ప్రభాకర్, పుట్ట ఉపేందర్, డేగల ఉపేందర్ మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు, దాసరి వెంకటేశ్వర్లు, దాసరి లింగమల్లు, మారబోయిన రాము యాదవ్, మద్దె బోయిన రమేష్, యాదవ సంఘం నాయకులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# సునీతకు కృత్రిమకాలు వితరణ.

## ఎస్సై పి. రామారావు

**కారేపల్లి, ఫిబ్రవరి17,ప్రజా జ్యోతి:**

సింగరేణి మండలము గాంధీ నగర్ ( కోమట్ల గూడెం ) కు చెందిన ఎజ్జు సునీత( 40) 2023 ఆగష్టు లో ఖమ్మం లో జరిగిన రోడ్డు ప్రమాదములో తన ఎడమ కాలు నుజ్జు నుజ్జు అయ్యి కాలును తొలగించారు. సునీత ఆమే భర్త రవీందర్ ఇద్దరు కూలిపనులకు వెళ్తే తప్ప ఇల్లు గడవని నిరుపేదలు .ఒక్కసారిగా జరిగిన ఈ ప్రమాదముతో కుటుంబం రోడ్డున పడింది. ఏడాదిన్నారనుండి ఏపని చేయలేక సునీత దుర్భర పరిస్థితి ఎదుర్కుంటుండ గా ఆమె తన దైన%శీ%దిన కార్యకలాపాలకు కృత్రిమ కాలు అందిస్తే సహాయకారిగా ఉంటుందని అదే ప్రాంతానికి చెందిన తుడుందెబ్బ నాయకుడు సోడి కోటేశ్వరరావు ఈ విషయాన్నీ ఖమ్మం టాస్క్ ఫోర్స్ ఎస్సై పుష్పాల రామారావు దృష్టికి తీసుక వెళ్ళారు. ఆమెకు ప్రొస్తేటిక్ లింబ్ (కృత్రిమ కాలు )నాణ్యమైంది కావాలంటే లక్షకు పైగా ఖర్చు అయితదని ఎస్ఐ భావించి తనకు పరిచయమున్నా స్వచ్చంద సేవకుడు విజయవాడకు చెందిన శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లగా ఆయన ఆర్థిక సహాయముతో evolution prosthetic limbs సంస్థ ప్రతినిధి జన్ను నాగరాజు ఆధ్వర్యంలో ఆమెకు



విదేశాలనుండి సుమారు లక్షరుపాయల వ్యయముతో ఆధునాతన మైన prosthetic లింబ్ ను తెప్పించి సోమవారం విజయవాడలో అమర్చ డముతో ఆమె ప్రస్తుతము సాధారణంగా నడుస్తూన్నది. తన కుటుంభము యొక్క స్థితిగతులు గమనించి తనకు కృత్రిమ కాలు అందించేందుకు చొరవ చూపిన ఖమ్మం టాస్క్ ఫోర్స్ ఎస్ ఐ పుష్పాల రామారావు కు, దాత శ్రీనివాసరావు కు ఎజ్జు సునీత ఆమె కుటుంభం కృతజ్ఞతలు తెలిపారు.

# అక్రమ కట్టడాలను తొలగించాలి

## తురక నారాయణ.

**కారేపల్లి, ఫిబ్రవరి 17, ప్రజాజ్యోతి:**



సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో ప్రభుత్వంబీసీ హాస్టల్ కు కేటాయించినప్రభుత్వ స్థలంలో ఆదివారం రాత్రి కొంతమంది వ్యక్తులు అనుమతులు లేకుండా కట్టడాలు చేపట్టారు ఈఅక్రమ నిర్మాణాలను తొలగించాలని, ఎవరైనా బీసీ హాస్టల్ కు కేటాయించిన స్థలంలో నిర్మాణాలు చేపట్టితే సహించేది లేదని సింగరేణి మండలానికి చెందిన బీసీ కులస్తులు, స్వచ్ఛంద సేవకులు సోమవారం సింగరేణి తహసీల్దార్ ఎస్. సంపత్ కుమార్ కు బిజెపి నాయకులు తురక నారాయణ, కాంగ్రెస్ నాయకులు మజీద్ భాష (ముజ్జు) వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ అనుమతులు లేకుండా ప్రభుత్వ స్థలంలో అక్రమ కట్టడం నిర్మిస్తే సహించేది లేదని, నిర్మించినటువంటి కట్టడాలను పరిశీలించి తొలగిస్తామని హామీ ఇచ్చారు.

# 20వ తారీకు బహిరంగ సభను విజయవంతం చేయండి



**కారేపల్లి, ఫిబ్రవరి 17, ప్రజాజ్యోతి:**

ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఐ ఎమ్ఎల్ న్యూ డెమోక్రసీ సింగరేణి మండల నాయకులు వై ప్రకాష్ సోమవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూసిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను,ఇతర వాగ్దానాలను అమలు చేయాలని కోరుతూ ఈనెల 20 తారీకున హైదరాబాదులో జరుగు ప్రదర్శన, బహిరంగ సభను విజయ వంతం చేయాలని కోరుతూ సింగరేణి మండలం పేరుపల్లి ప్రాంతంలో మిర్చి కూలీల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించి బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# దేవాలయానికి వితరణ చేసిన మండపూడి శ్రీనివాసరావు-రాణి దంపతులు

**కారేపల్లి, ఫిబ్రవరి17, ప్రజా జ్యోతి:**

సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో వచ్చే మార్చి రెండవ తేదీన శ్రీ గోవింద మాంబ సమేత పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహాలతో పాటు ధ్వజస్తంభ ప్రతిష్టా కార్యక్రమాల నిర్వహణ కొరకు మండల కేంద్రమైన కారేపల్లికి చెందిన మాజీ సర్పంచ్ మండెపూడి శ్రీనివాసరావు రాణి దంపతులు సోమవారం పదివేల పదహారు రూపాయలు దేవాలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు. స్వామివారీ నిర్వాహకులు అనంతోజు లక్ష్మణాచారి, పోలోజు రామాచారి, పోలోజు ఉపేంద్రచారిలు దేవాలయ అభివృద్ధికి సహకరించిన దాతలు మండేపూడి శ్రీనివాసరావు దంపతులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.



# గొల్లగట్టు లింగమంతుల జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించాలి

**– పగడాల నాగరాజ బిఆర్ఎస్ నగర అధ్యక్షులు**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం: ఖమ్మం నగరంలో 51వ డివిజన్ నుండి గొల్లగట్టు లింగమంతుల స్వామి జాతరకు జ్వాల నర్సింహారావుకు చెందిన యాదవ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో కదలి వెల్లడం జరిగింది. గొల్లగట్టు లింగమంతుల జాతరను ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించాలని బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజ కోరారు. ఈరోజు గొల్లగట్టు లింగమంతుల జాతరకు జ్వాల నర్సింహారావు కుటుంబ సభ్యులు బంధువులు వెళ్తున్న సందర్భంగా పగడాల నాగరాజ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత వైభవంగా రెండేళ్ల ఒక సారి జరుగే గొల్లగట్టు లింగమంతుల జాతర జరుగుతుందన్నారు. రాష్ట్రంలో మేడారం జాతర తర్వాత అతిపెద్ద జాతర సూర్యాపేట జిల్లా కేంద్రానికి ఐదు కిలోమీటర్ల దూరంలో గల దూరాజ్ పల్లి గ్రామంలో జరుగు గొల్లగట్టు లింగమంతుల జాతర ను ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించి రెండు రోజులు సెలవు దినాలుగా ప్రకటించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ లో గల యాదవ కుటుంబాలు పెద్ద సంఖ్యలో కదలి జాతరకు వెల్లడం జరిగిందన్నారు. గొల్లగట్టు లింగమంతుల జాతర అతి పురాతనమైనదని కొనియాడారు. దాదాపు వేయి సంవత్సరాలకు పైగా ఈ జాతర నడుస్తున్నట్లు ఆనాటి కళ్యాణి చాళుక్యులు 11వ శతాబ్దంలో గిరి దుర్గం పైన జాతర



ప్రారంభించారని శాసనాల ద్వారా తెలుస్తోందన్నారు. శివుడిని లింగమంతుల స్వామిగాను చౌడమ్మను శక్తి రూపిణీగా భావించి ఉంద్ర కొండపై రెండు గుడులను కట్టి జంతు బలితో నైవేద్యం చేస్తూ జాతర ప్రారంభించబడుతుందని ఈ జాతర వేడుకలకు యాదవులు కురుమలే కాకుండా నాలుగైదు రాష్ట్రాల నుంచి అనేక సాంస్కృతుల సాంప్రదాయాలను అనుసరించి దాదాపు ఎనబై లక్షల మంది భక్తులు పాల్గొంటారని తెలిపారు. ఇంతటి ఘన చరిత్ర కలిగిన జాతర రాష్ట్ర పండుగగా గుర్తుంపుకు నోచుకోక పోవడం దురదృష్టకరమని అన్నారు. ఈ జాతరకు డివిజన్ నుండి పెద్ద సంఖ్యలో యాదవ కుటుంబాలు కదలి వెల్లడం జరిగిందన్నారు.

# జర్నలిస్టులు ఇక ఉద్యమాలకు సిద్ధం కావాలి

**జర్నలిస్టులకు కేటాయించిన భూమిని ఇళ్ల స్థలాలుగా పంపిణీ చేయాలి**

**ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు డిమాండ్**

**ఇళ్ల స్థలాల కేటాయింపులో నిర్లక్ష్య వైఖరికి చెవిలో పూలు పెట్టుకొని నిరసన వ్యక్తం చేసిన జర్నలిస్టులు**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించిన 23 ఎకరాల స్థలాన్ని తక్షణమే జర్నలిస్టులకు అప్పగించి స్థలాలను పంపిణీ చేయాలని, అందుకు అవసరమైన కార్యాచరణను వేగవంతం చేయాలని ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు అధికారులను డిమాండ్ చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం జరిగిన జర్నలిస్టుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత మూడు దశాబ్దాలుగా జర్నలిస్టులు సొంత ఇంటి కోసం ఎదురుచూస్తున్నారని, గత సర్కార్ జర్నలిస్టులకు 23.2 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ క్యాబినెట్ తీర్మానం చేసి జీవోను విడుదల చేసిందని, కానీ రోజురోజుకు జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే జర్నలిస్టులకు అన్యాయం జరిగే అవకాశం ఉందని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం హౌసింగ్ సొసైటీ కి తక్షణమే భూమిని అప్పగించి జర్నలిస్టులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. మూడు జర్నలిస్ట్ యూనియన్లు, హౌసింగ్ కమిటీ, ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీతో సమన్వయంగా వ్యవహరించి సమస్య పరిష్కారం కోసం ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని సూచించారు. సభ్యత్వాలు రాని జర్నలిస్టులకు తక్షణమే సభ్యత్వాలు ఇవ్వాలని, ఇళ్ల స్థలాల సాధన కోసం ఇకపై దశల వారి ఆందోళనలు నిర్వహించాలని, అందుకు అవసరమైన జేఏసీ ని ఏర్పాటు చేయాలని కోరారు. దశలవారి ఉద్యమం లో జర్నలిస్టులు, డెస్క్ జర్నలిస్టులు, వీడియో గ్రాఫర్లు, ఫోటోగ్రాఫర్లు, పలు




విభాగాలకు చెందిన జర్నలిస్టు మిత్రులు పాల్గొని ఆందోళన కార్యక్రమాలను విజయవంతం చేయాలని, అందుకు అవసరమైన చొరవ మూడు యూనియన్లు, హౌసింగ్ కమిటీ తీసుకోవాలని సూచించారు. ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించిన 23 ఎకరాల భూమిని జర్నలిస్టులకు అప్పగించే అంశంలో తీవ్ర నిర్లక్ష్యం వైఖరికి నిరసనగా జర్నలిస్టులు చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టి జె ఎఫ్ నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, సీనియర్ డెస్క్ జర్నలిస్టులు నారాయణ రావు, ప్రసాద్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు చక్రవర్తి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ కే జానీ పాషా, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శులు మూల జీవన్ రెడ్డి, మేడి రమేష్, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, సూర్య బ్యూరో సత్యనారాయణ, మహిళ ప్రతినిధులు వంగూరి ఈశ్వరి, రోజా, శ్రీదేవి, జర్నలిస్టు నాయకులు సంతోష్, అంతోటి శ్రీనివాస్, పానకాలరావు, తిరుపతి రావు, గోవింద్, వెంకటరెడ్డి, హుస్సేన్, వెంకటాద్రి, నాగేష్, గణేష్, సూర్య, శ్రీధర్, నాగేశ్వరరావు, శ్రీనివాస్, ఉపేందర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు మొబైల్ ఫోన్ల వినియోగాన్ని తగ్గించాలి..

**డాన్ బోస్కో ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి..**



తల్లాడ, ఫిబ్రవరి 17 ( ప్రజా జ్యోతి న్యూస్): ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ సోషల్ మీడియా పట్ల అవగాహన కలిగి ఉండాలని డాన్ బోస్కో ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ ఫాదర్ ప్రదీప్ రెడ్డి సూచించారు. సోమవారం పాఠశాలలో విద్యార్థులకు సోషల్ మీడియా పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయనతోపాటు ఫాదర్ సుధాకర్ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. సామాజిక మాధ్యమాల్లో ఎన్నో అనవసర విషయాలు



ఉన్నాయని, వాటిపట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. అత్యంత త్వరగా సమాజానికి చేరుకునే మార్గాలు ఉన్నాయని, విద్యార్థులు సోషల్ మీడియా పట్ల పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. చెడుపట్ల అవగాహన అవసరమని, తల్లిదండ్రులు పిల్లలకు మొబైల్ ఫోన్లు వినియోగాన్ని తగ్గించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# వాజ్ పేయ్ విగ్రహావిష్కరణకు అనుమతి ఇవ్వాలని వినతి





తల్లాడ, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి న్యూస్): తల్లాడ రింగు రోడ్డు సెంటర్ లో ఇటీవల ఏర్పాటు చేసిన మాజీ ప్రధాని వాజ్పేయి విగ్రహ ఆవిష్కరణకు అనుమతి ఇవ్వాలని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు చల్లా నాగులు ఆధ్వర్యంలో సోమవారం మండల అధికారులతో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మండల తహసిల్దార్ సురేష్, పంచాయతీ ఈవో కృష్ణారావుకు వినతి పత్రం అందించారు. దేశం గర్వించదగ్గ వ్యక్తి వాజ్పేయి అని, అలాంటి మహానుభావుడు విగ్రహం ఏర్పాటుకు పూర్తి స్థాయి సహకారాలు అందించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంగీతం సాయిచంద్, రాయల రమేష్, చౌడ నాగేశ్వరరావు పాల్గొన్నారు.


# ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్లు విడుదల చేయాలి..

తల్లాడ, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి న్యూస్): రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను విస్మరించడం దారుణమని నిరుద్యోగులు కళ్యాణ్ థాట్స్, వంశీ, ఆకాష్, శంకర్ డిమాండ్ చేశారు. ముఖ్యంగా పోలీస్ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులు దిల్ సుఖ్ నగర్ లో అవస్థలు పడుతున్నారన్నారు. గత ప్రభుత్వం ప్రతి నోటిఫికేషన్ లో 15 వేల ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందనీ, ఇప్పటికీ మూడు సంవత్సరాలు అవుతుంది నోటిఫికేషన్ రాక నిరుద్యోగులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. తొందరగా పోలీసు నోటిఫికేషన్ ఇచ్చి అలాగే 35 సంవత్సరాలు వరకు ఇవ్వకపోతే తీవ్రమైన ఆందోళనలకు దారి తీయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందనీ వారు హెచ్చరించారు. వర్గీకరణ పేరు చెప్పి కాలయాపనలు చేయకుండా నోటిఫికేషన్ తొందరగా ఇవ్వాలనీ, అలాగే ఆంధ్ర అధికారైన పోలీస్ బోర్డు చైర్మన్ ని వెంటనే తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పీఆర్ ఏఈ నవదంపతులను ఆశీర్వాదించిన కాంగ్రెస్ నాయకులు.

కూసుమంచి ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి

కూసుమంచి మండలం పంచాయతీ రాజ్ శాఖ ఏఈ గా పనిచేస్తున్న రైయిన్ హార్డ్ బొంకే-ప్రణతి వివాహ మహోత్సవానికి కూసుమంచి మండలం కాంగ్రెస్ నాయకులు హాజరై నవదంపతులను ఆశీర్వాదించారు. కొత్తగూడెం పట్టణంలోని ఓ పంక్షన్ హాల్లో వివాహం జరగ్గా, కాంగ్రెస్ పార్టీ నాయకులు నవదంపతులను ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, పెండ్ర అంజయ్య, ఇంటూరి పుల్లయ్య,పోటు లెనిన్, చిలకబత్తిని రామారావు, రామకృష్ణ, మండల వాసులు పాల్గొన్నారు.



# త్రివేణి విద్యా సంస్థలకు చాత్రలయ పురస్కారం బెస్ట్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

విద్యారంగంలో చేస్తున్న కృషికి గర్వ కారణంగా సుచిర్ ఇండియా ఫౌండేషన్ వారు త్రివేణి విద్యా సంస్థకు ఛాత్రలయ పురస్కార్ (బెస్ట్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్) అవార్డును అందించారు. లలిత కళా తోరణం, హైదరాబాద్ లో నిన్న హట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు మరియు సినీనటులు రావు రమేష్ చేతుల మీదుగా ఈ అవార్డు ను విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి స్వీకరించారు. ఇదే కార్యక్రమంలో సుచిర్ ఇండియా ఫౌండేషన్ నిర్వహించిన ఒలింపియాడ్ పరీక్ష లో ఖమ్మం త్రివేణి స్కూల్లో 8వ తరగతి చదువుతున్న లోచన్ డిస్ట్రిక్ట్ మొదటి ర్యాంక్, 10వ తరగతి చదువుతున్న జోషిక డిస్ట్రిక్ట్ రెండవ ర్యాంక్ సాధించి బహుమతులను స్వీకరించారు. పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఇద్దరు విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానం చేసి త్రివేణి విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రతిభ కనబరుస్తూ త్రివేణి కీర్తి ప్రతిష్టలను నలు దిక్కులా వ్యాపించేలా చేస్తున్నారని ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్



ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చామకూరి రాజు ఆధ్వర్యంలో ఘనంగా కెసిఆర్ పుట్టినరోజు సంబరాలు

**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 17, ప్రజా జ్యోతి :**

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారుడు రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు పిండిప్రోలు గ్రామంలో బిఆర్ఎస్ యువజన నాయకులు చామకూరి రాజు ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో ఘనంగా నిర్వహించారు. గ్రామ బిఆర్ఎస్ యువజన నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి అనంతరం చామకూరి రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని ప్రజలంతా సుఖశాంతులతో జీవించారని బీడు భూములకు సాగునీరు అందించి రైతులను ఆదుకున్నారని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపి ప్రపంచ స్థాయి గుర్తింపు తీసుకొచ్చారని ఆయన అన్నారు. మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నారని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు చేయలేదని రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయకుండా రైతులను అప్పులు పాలు చేశారని అన్నారు. బ్యాంకుల్లో రెండు లక్షల పైన ఉన్న వడ్డీ డబ్బులను కడితే రుణమాఫీ వస్తుందని రాష్ట్ర మంత్రులు చెప్పారని ఆ విధంగా రైతులు రెండు లక్షల పైన ఉన్న వడ్డీలు కట్టి రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నారని కానీ ప్రభుత్వం ఎలాంటి హామీ ఇవ్వట్లేదని వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నిరుపేదలకు షరతులు లేకుండా కట్టుకున్న వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని రైతు భరోసా ఆత్మీయ భరోసా అందరికీ వర్తింపజేయాలని ఆయన కోరారు. పాలేరు మాజీ శాసనసభ్యులు




కందాళ ఉపేందర్ రెడ్డి,బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాత మధు ఆధ్వర్యంలో పిండిప్రోలు గ్రామపంచాయతీ సర్పంచ్ తో పాటు ఎంపీటీసీ స్థానాన్ని అందరి సమిష్టి కృషితో గెలవబోతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు చామకూరి రాజు, గ్రామ శాఖ కార్యదర్శి పరికపల్లి చంద్రశేఖర్, పసలాది సత్యనారాయణ, చామకూరి నాగేందర్, పులుగుజ్జు మహేష్, చామకూరి వెంకట్, మేకల చంద్రశేఖర్, నాతి సత్యనారాయణ, పసలాది ముత్తయ్య, ఉడుగుల బిక్షం, శ్రీను, ఐతనబోయిన సుధాకర్, పదముత్తు ప్రసాద్, ఐయిలపొంగు వెంకన్న,చామకూరి నరేందర్, చిట్టి, కిరణ్ , పప్పుల రాంబాబు, మడికండి కృష్ణ, గోకినపల్లి సహదేవ, పసలాది రమేష్,గోకనపల్లి ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# తుర్కగూడెంలో తాగునీటి కష్టాలు తీర్చిన మంత్రి పొంగులేటి. శ్రీనివాస్ రెడ్డి

**కూసుమంచి ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి**

తాగునీటి కోసం అనేక ఇబ్బందులు పడుతున్న తురకగూడెం గ్రామ ప్రజల నీటి కష్టాలు మంత్రి పొంగులేటి చొరవతో తిరాయి. మండలానికి కూతవేటు దూరంలో ఉన్న తురకగూడెం గ్రామంలో గత కొద్ది రోజులుగా తాగునీటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని స్థానిక నాయకులు కన్నెబోయిన నరేష్ నేతృత్వంలో గ్రామస్తులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించిన మంత్రి వెంటనే సమస్య పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. తాగునీటి సరఫరాకు మోటార్లు అవసరమని గమనించిన అధికారులు స్థానిక నాయకులు సహకారంతో మోటార్లు అప్పటికే ఉన్న బోరు పాయింట్లలో మోటార్లు అమర్చి తాగునీరు అందించారు. సకాలంలో స్పందించి గ్రామస్తుల తాగునీటి సమస్య పరిష్కారాన్ని చూపిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి స్థానిక నాయకులు, అభిమానులు, ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.



# తిరుమలాయపాలెం మండల కేంద్రంలో వేసవికాలంలో నీటి ఎద్దడిని అరికట్టాలి



**తిరుమలాయపాలెం ఫిబ్రవరి 17, ప్రజా జ్యోతి :**

తిరుమలాయపాలెం మండల కేంద్రంలో జరిగిన ప్రజావాణిలో, జరిగిన సమావేశంలో కొమ్ము పూలే మండల కేంద్రంలో నీటి ఎద్దడిని అరికట్టాలని నివేదిక ఇచ్చి మాట్లాడుతూ తిరుమలాయపాలెం మండల కేంద్రంలో సుమారు 5000 మంది జనాభా ఉన్నారు. వేసవికాలం వస్తే ప్రస్తుతం మిషన్ భగీరథ ద్వారా అందుతున్న వాటర్, వీరికి సరిపోవు అని, తిరుమలాయపాలెం గ్రామపంచాయతీ నందు, ఎంపీడీవో కార్యాలయం నందు, కొన్ని నెలల క్రింద ప్రభుత్వం వారు వేపించడం జరిగింది. వెంటనే వాటికి మోటార్ కనెక్షన్ ఇచ్చి వినియోగంలోకి తీసుకురాలేదు, కావున రాబోవు వేసవి కాలం దృష్ట్యా, ప్రజలకు, ప్రతి పనికి, నీరు అవసరమే, కాబట్టి, తిరుమలాయపాలెం గ్రామ ప్రజల సౌకర్యర్థం , నీటి ఎద్దడి లేకుండా, వెంటనే అట్టి బోర్లకు , మోటార్ కనెక్షన్ ఇచ్చి , వెంటనే వాడుకులోకి తీసుకురావాలని. గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.కొమ్ము పూలే, నేలమర్రి యేసు బాబు, కొమ్ము నితీష్ మహారాజ్, పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రం కోసం.. కేసీఆర్ 35 పార్టీలను ఏకం చేశారు..!

**– మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదినం సందర్భంగా సోమవారం నగరంలోని మమత హాస్పిటల్ నందు కేక్ కటింగ్, రక్తదాన శిబిరం ఏర్పాటు- చేశారు. ఈ సందర్భంగా జరిగిన కేసీఆర్ పుట్టినరోజు వేడుకలకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా కేక్ కట్ చేసిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రం కోసం కేసీఆర్ 35 పార్టీలను ఏకం చేశారన్నారు.తెలంగాణ రాష్ట్రం కోసం ఒక్కడిగా బయలుదేరి రాష్టాన్ని సాధించారని కొనియాడారు.2023లో తెలంగాణ ప్రజలు కొంచెం తికమకపడ్డారు,ఇప్పుడు ప్రజలకు అర్థమైందన్నారు.బీఆర్ఎస్ గురుకుల పాఠశాలలో కొన్ని వేల అప్లికేషన్లు వచ్చేవన్నారు.కాంగ్రెస్ పాలనలో సరైన సదుపాయాలు లేక దుర్భరమైన పరిస్థితిలో ఉన్నారని విమర్శించారు

కేసీఆర్‌కు పేరు రాకూడదని కేసీఆర్ కట్టిన అంబేద్కర్ విగ్రహం దగ్గర గేట్లు- ఓపెన్ చేయట్లేదన్నారు.కేసీఆర్ కట్టిన సెక్రటేరియట్లో రాత్రిపూట వర్క్ చేస్తున్నారన్నారుతెలంగాణ ఉద్యమ సమయంలో స్ఫూర్తినిచ్చిన తెలంగాణ తల్లి విగ్రహ రూపాన్ని మార్చారు.కాంగ్రెస్ పాలనలో పేర్లు మార్పు తప్పితే ప్రజల జీవితాల్లో మార్పు రాలేదు.తెలంగాణ సమాజం ఆలోచిస్తున్నారు..జరిగిన పొరపాటు-కు చింతిస్తున్నారన్నారు.14 నెలల్లోనే కేసీఆర్ పాలన కోరుకుంటు-న్నారన్నారు.తెలంగాణ ప్రజలు కెసిఆర్ లాంటి పరిపాలన దక్షకుడిని కోరుకుంటు-న్నారన్నారు. అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న ప్రజల కోసమే....బీఆర్ఎస్ పార్టీ పని చేస్తుందన్నారు.

ఎక్కడ ఉన్నా ప్రజల గుండెల్లో కేసీఆర్ ఉన్నారు.కేటీ-ఆర్ నాయకత్వంలో ఐటి రంగంలో తెలంగాణ రాష్ట్రం అద్భుతంగా ముందుకు పోయింది.లగచర్ల గిరిజన రైతులకు కేటీ-ఆర్ అండగా నిలిచారు.

కాంగ్రెస్ పాలనలో మిర్చి రైతులకు గిట్టు-బాటు- ధర లేదు.రుణమాఫీ అరకొరక చేశారు.రైతుల పండించిన ఏ పంటకు కాంగ్రెస్ పాలనలో గిట్టు-బాటు- ధర లేదు.420హామీలు, ఆరు గ్యారెంటీ-లు ఏ ఒక్కటి కూడా సరిగ్గా అమలు కాలేదు.ప్రజల ఆశపడి ఓటు- వేశారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు నిలదీయాలి.కెసిఆర్ సక్కగా నిలబడుదు కాదు తెలంగాణ సమాజాన్ని చక్కగా నిలబెట్టిండు.కేసీఆర్ ఆయురారోగ్యాలతో నూరేళ్లు జీవించి తెలంగాణ సమాజం కోసం పాటు-పడాలని కోరుకుంటు-న్నానన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు,మాజీ డీసీసీబి చైర్మన్ కూరాకుల నాగభూషణం,సీనియర్ నాయకులు ఆర్జేసీ కృష్ణ,టేకులపల్లి సొసైటీ- చైర్మన్ బీరెడ్డి నాగచంద్రారెడ్డి,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,జిల్లా మైనారిటీ-అధ్యక్షుడు తాజుద్దీన్,మండల అధ్యక్షుడు వీరునాయక్,మహిళా అధ్యక్షురాలు కొల్లు పద్మ,ప్రచార కార్యదర్శి షకీనా,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.రక్తదానం చేసిన వారిలో పిన్ని కోటేశ్వరరావు,బొమ్మెర రామ్మూర్తి,పల్లి ఉపేందర్,మాతంగి అనిల్,పోటు- శరత్,మిరియాల రమేష్,మున్నా,చంటి,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

